SCAN HERE TO VISIT WEBSITE

Complete Comfort

# INDO COUNT INDUSTRIES LIMITED

**CIN:** L72200PN1988PLC068972
**Regd. Off.:** Office No. 1, Plot No. 266, Village Alte, Kumbhoj Road, Taluka Hatkanangale, Dist. Kolhapur - 416 109.
**Tel. No.:** (230) 2483105; **Fax No.:** (230) 2483275; **e-mail:** icilinvestors@indocount.com; **Website:** www.indocount.com

**EXTRACT OF UNAUDITED STANDALONE & CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2023**

(₹ in Crores except EPS)

| Sl. No. | Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended | | Half Year ended | | Year ended | Quarter ended | | Half Year ended | | Year ended |
| | | 30-09-2023 Unaudited | 30-09-2022 Unaudited | 30-09-2023 Unaudited | 30-09-2022 Unaudited | 31-03-2023 Audited | 30-09-2023 Unaudited | 30-09-2022 Unaudited | 30-09-2023 Unaudited | 30-09-2022 Unaudited | 31-03-2023 Audited |
| 1 | Total income from operations | 984.92 | 795.29 | 1666.69 | 1590.24 | 2817.73 | 1033.47 | 849.03 | 1780.16 | 1571.05 | 3042.98 |
| 2 | Net Profit before tax | 139.36 | 75.67 | 230.09 | 204.55 | 323.41 | 150.84 | 83.73 | 247.84 | 193.74 | 358.59 |
| 3 | Net Profit after tax | 104.30 | 58.92 | 171.51 | 155.18 | 238.17 | 114.18 | 66.97 | 187.92 | 144.35 | 276.78 |
| 4 | Total Comprehensive Income | 94.85 | 47.23 | 172.93 | 108.92 | 222.74 | 103.76 | 47.77 | 187.90 | 77.34 | 236.44 |
| 5 | Paid up Equity Share Capital | 39.61 | 39.48 | 39.61 | 39.48 | 39.61 | 39.61 | 39.48 | 39.61 | 39.48 | 39.61 |
| 6 | Earning Per Share (of ₹ 2/- each) Basic and Diluted (Not Annualised) | 5.27 | 2.98 | 8.66 | 7.84 | 12.03 | 5.77 | 3.38 | 9.49 | 7.29 | 13.97 |

(i) The above results of Indo Count Industries Limited ('the Holding Company') and its Subsidiaries (together referred to as 'Group') were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on November 6, 2023. The Statutory Auditors of the Company have conducted a Limited Review of the above Consolidated Financial Results for the Quarter and Half Year ended September 30, 2023.

(ii) The above is an extract of the detailed format of Financial Results of the Quarter and Half Year ended September 30, 2023 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015. The full Financial Results for the Quarter and Half Year ended September 30, 2023 are available on the website of the Stock Exchanges at www.bseindia.com and www.nseindia.com and on the Company's website at www.indocount.com.

**For Indo Count Industries Limited**

**Anil Kumar Jain**
Executive Chairman
DIN: 00086106

**Place : Mumbai**
**Date : November 6, 2023**


The **ALL-NEW Business Standard App**

Making Devices Smart, **Insight Out.**

The Business Standard Morning show
New episodes at 8am, Monday to Friday

Daily market insights
Get detailed analysis and updates on the share market

Go offline
Online. Offline. Anytime. Stay connected, always

Dark mode
Introducing dark mode for easy reading

Read to me
Listen on the move

Quick reads
For when you don't have time

Download now from bit.ly/BS_app

Business Standard
Insight Out

bsindia bsindia business-standard.com


# VISAKA INDUSTRIES LIMITED

Regd. Office : Survey No.315, Yelumala Village, R.C.Puram Mandal, Sangareddy District - 502300 Telangana State.
Corp. Office : "Visaka Towers", 1-8-303/69/3, S.P. Road, Secunderabad - 500 003.
Phone:91-40-27813833, 27813835, www.visaka.co: E-mail: vil@visaka.in

**CIN: L52520TG1981PLC003072**

## AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2023

(₹ in lakhs)

| Sl No. | Particulars | Standalone | | | | | | Consolidated | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Quarter Ended | | | Half Year Ended | | Year Ended | Quarter Ended | | | Half Year Ended | | Year Ended |
| | | 30-09-2023 | 30-06-2023 | 30-09-2022 | 30-09-2023 | 30-09-2022 | 31-03-2023 | 30-09-2023 | 30-06-2023 | 30-09-2022 | 30-09-2023 | 30-09-2022 | 31-03-2023 |
| | | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited | Audited |
| 1 | Total Income from Operations | 34,209.15 | 44,908.62 | 36,476.99 | 79,117.77 | 84,671.71 | 1,65,758.82 | 34,123.08 | 45,034.43 | 36,695.20 | 79,157.51 | 84,934.06 | 1,66,395.88 |
| 2 | Net Profit/(Loss) for the period (before Tax, Exceptional items) | (630.21) | 1,667.85 | 1,019.24 | 1,037.64 | 6,217.58 | 7,766.18 | (632.66) | 1,636.47 | 1,014.33 | 1,003.81 | 6,202.57 | 7,678.00 |
| 3 | Net Profit/(Loss) for the period before tax (after Exceptional items) | (630.21) | 1,667.85 | 1,019.24 | 1,037.64 | 6,217.58 | 7,445.57 | (632.66) | 1,636.47 | 1,014.33 | 1,003.81 | 6,202.57 | 7,357.39 |
| 4 | Net Profit/(Loss) for the period after tax (after Exceptional items) | (492.26) | 1,226.20 | 744.48 | 733.94 | 4,607.04 | 5,479.04 | (507.05) | 1,194.82 | 737.56 | 687.77 | 4,590.02 | 5,358.71 |
| 5 | Total Comprehensive Income for the period {Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)} | (563.46) | 1,226.20 | 724.33 | 662.74 | 4,586.89 | 5,441.27 | (578.25) | 1,194.82 | 717.41 | 616.57 | 4,569.87 | 5,320.94 |
| 6 | Equity Share Capital | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 |
| 7 | Earnings Per Share (of Rs. 2/- each) (for continuing and discontinued operations) (Refer note no. 2) | | | | | | | | | | | | |
| | 1. Basic (Rs.) | (0.57) | 1.42 | 0.86 | 0.85 | 5.33 | 6.34 | (0.59) | 1.38 | 0.85 | 0.80 | 5.31 | 6.20 |
| | 2. Diluted (Rs.) | (0.57) | 1.42 | 0.86 | 0.85 | 5.33 | 6.34 | (0.59) | 1.38 | 0.85 | 0.80 | 5.31 | 6.20 |

**NOTES:**

1. The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 7th November, 2023.
2. Pursuant to Board and Shareholder's approval, the equity shares of the Company i.e.,17,280,952 shares having face value of Rs 10/- each were split/sub-divided into 86,404,760 shares having face value of ₹2/- each, fully paid-up with effect from May 15, 2023 (Record Date). The Earnings per share (EPS) presented for the above periods is after adjusting for the split/ sub-division of equity shares of the Company in accordance with Ind AS 33.
3. The above is an extract of the detailed format of Quarter /Half Year ended Financial Results filed with Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter ended Financial Results are available on the Websites of Stock Exchanges namely, www.nseindia.com and www.bseindia.com and on the Company's Website, www.visaka.co

On behalf of Board of Directors
for **VISAKA INDUSTRIES LIMITED**
**Sd/-**
**SMT. G. SAROJA VIVEKANAND**
**Managing Director**
**DIN - 00012994**









Place : Secunderabad
Date : 07-11-2023

SUNDARAM MUTUAL

## Notice cum Addendum to the Scheme Information Document (SID) and Key Information Memorandum (KIM) of the Schemes of Sundaram Mutual Fund

**REVISION OF PRODUCT LABELLING ('RISK-O-METER') OF SCHEMES OF SUNDARAM MUTUAL FUND**

**NOTICE** is hereby given to the investors / unit holders that pursuant to SEBI circular no. SEBI/HO/IMD/DF3/CIR/P/2020/197 dated October 05, 2020 the Risk-o-meter of the schemes of Sundaram Mutual Fund ("the Fund") shall stand revised as under.

| Name of the Scheme | Existing Risk-o-meter (Based on scheme portfolio as on September 30, 2023) | Revised Risk-o-meter (Based on scheme portfolio as on October 31, 2023) |
|---|---|---|
| Sundaram Liquid Fund |   |   |
| Sundaram Banking & PSU Debt Fund |   |   |
| Sundaram Balanced Advantage Fund |   |   |
| Sundaram Equity Savings Fund |   |   |

Investors are requested to note that, apart from the change in the Risk-o-meters as stated above, there is no other change in the scheme features including nature, investment objective, asset allocation pattern, terms and conditions of the above-mentioned Schemes.

All other terms and conditions of the Scheme Information Document(s) / Key Information Memorandum(s) / Statement of Additional Information will remain unchanged.

This addendum forms an integral part of the Scheme Information Document (SID) / Key Information Memorandum (KIM) / Statement of Additional Information (SAI) to the schemes of Sundaram Mutual Fund as amended from time to time.

For **Sundaram Asset Management Company Ltd**
**R Ajith Kumar**
Secretary & Compliance Officer

Place: Chennai
Date: November 08, 2023

For more information please contact:
**Sundaram Asset Management Company Ltd**
(Investment Manager to Sundaram Mutual Fund)
CIN: U93090TN1996PLC034615

**Corporate Office:**
1st & 2nd Floor, Sundaram Towers, 46, Whites Road, Royapettah, Chennai-14.
Contact No. (India) 1860 425 7237,
(NRI) +91 40 2345 2215 Fax: +91 44 2841 8108.
www.sundarammutual.com
**Regd. Office:**
No. 21, Patullos Road, Chennai 600 002.

HY2-23-24-5 (12x17)

**Mutual fund investments are subject to market risks, please read all scheme related documents carefully before investing. Returns are not assured or guaranteed.**

# BALRAMPUR CHINI MILLS LIMITED

**Regd. Office :** FMC Fortuna, 2nd floor, 234/ 3A, A.J.C. Bose Road, Kolkata - 700020
**CIN:** L15421WB1975PLC030118, **Phone No.:** (033) 22874749, **Fax No.:** (033) 22834487
**E-mail:** bcml@bcml.in **Website:** www.chini.com

**EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND SIX MONTHS ENDED 30-09-2023**

(₹ in lakhs except EPS data)

| Sl. No. | PARTICULARS | STANDALONE | | | | | CONSOLIDATED | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 3 months ended 30/09/2023 | Corresponding 3 months ended 30/09/2022 in the previous year | 6 months ended 30/09/2023 | Corresponding 6 months ended 30/09/2022 in the previous year | Year ended 31/03/2023 | 3 months ended 30/09/2023 | Corresponding 3 months ended 30/09/2022 in the previous year | 6 months ended 30/09/2023 | Corresponding 6 months ended 30/09/2022 in the previous year | Year ended 31/03/2023 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1) | **Total Income from operations** | 153,947.27 | 111,309.76 | 292,909.48 | 219,317.97 | 466,586.17 | 153,947.27 | 111,309.76 | 292,909.48 | 219,317.97 | 466,586.17 |
| 2) | Net Profit for the period/year (before tax and exceptional items) | 14,464.97 | (4,032.10) | 24,592.47 | (2,346.00) | 39,696.93 | 22,288.06 | (3,727.76) | 32,959.48 | (1,941.83) | 40,831.47 |
| 3) | Net Profit for the period/year (before tax) (after exceptional items) | 14,464.97 | (4,032.10) | 24,592.47 | (2,346.00) | 39,696.93 | 22,288.06 | (3,727.76) | 32,959.48 | (1,941.83) | 40,831.47 |
| 4) | Net Profit for the period/year after tax (after exceptional items) | 10,624.53 | (3,128.20) | 17,557.83 | (1,966.73) | 27,553.16 | 16,625.15 | (2,894.75) | 23,975.66 | (1,656.71) | 28,416.70 |
| 5) | **Total Comprehensive income for the period / year [comprising Net profit for the period / year (after tax) and other comprehensive income for the period/ year (after tax)]** | 10,884.78 | (3,826.11) | 17,741.58 | (2,744.95) | 26,930.83 | 16,885.40 | (3,592.66) | 24,159.41 | (2,434.93) | 27,790.01 |
| 6) | Equity Share Capital | 2,017.49 | 2,040.40 | 2,017.49 | 2,040.40 | 2,017.49 | 2,017.49 | 2,040.40 | 2,017.49 | 2,040.40 | 2,017.49 |
| 7) | Other equity | | | | | 285525.67 (As at 31-03-2023) | | | | | 287540.10 (As at 31-03-2023) |
| 8) | **Earnings per share (Face value of ₹ 1/- each)** (not annualised for quarterly and half yearly figures) Basic and Diluted (₹) | 5.27 | (1.53) | 8.70 | (0.96) | 13.51 | 8.24 | (1.42) | 11.88 | (0.81) | 13.94 |

**Notes:**

1) The above is an extract of the detailed Quarterly and Six months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The complete Quarterly Financial Results are available on the Stock Exchange website, i.e. (**www.nseindia.com /www.bseindia.com**) and Company's website (**www.chini.com**).
2) The Board of Directors has declared an interim dividend of ₹ 3/- (300%) per Equity Share of ₹ 1/- each.
3) The consolidated financial results include results pertaining to an Associate Company: Auxilo Finserve Pvt. Ltd. (AFPL).
4) Sugar being a seasonal industry, the performance of the Company varies from quarter to quarter and financial results for the quarter as such are not representative of the annual performance of the Company.
5) The previous periods'/ years' figures have been regrouped and rearranged wherever necessary to make them comparable with those of the current period's figures.

**For and on behalf of the Board of Directors of**
**Balrampur Chini Mills Limited**
**Sd/-**
**Vivek Saraogi**
**Chairman and Managing Director**

**Place of Signature : Kolkata**
**Date : 7th November, 2023**




# మార్కెట్లకు కొద్దిపాటి నష్టాలు

- 16 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్

**ముంబై:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు మంగళవారం నష్టాలపాలయ్యాయి. ఆసియా, యూరోపియన్ మార్కెట్లలో బలహీనమైన పోకడలతో పాటు విదేశీ నిధుల నిధుల తగ్గుదల కారణంగా నష్టపోయాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 16.29 పాయింట్లు క్షీణించి 64,942.40 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఇది 320.59 పాయింట్లు తగ్గి 64,638.10 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 5.05 పాయింట్లు పడిపోయి 19,406.70 వద్దకు చేరుకుంది. సెన్సెక్స్ కంపెనీల్లో బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, లార్సెన్ అండ్ టూబ్రో భారతీ ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు లాభపడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రారంభం కావడం, చైనా ఎగుమతులు తగ్గడం వల్ల మార్కెట్లపై ఎఫెక్ట్ పడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. బ్రాడ్ మార్కెట్‌లో, బీఎస్ఈ మిడ్‌క్యాప్ గేజ్ 0.53 శాతం స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.38 శాతం పెరిగింది. సూచీల్లో రియల్టీ 1.21 శాతం, ఆటో 0.19 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.08 శాతం, మెటల్ 0.04 శాతం, టెక్ 0.03 శాతం పడిపోయాయి. ఆయిల్ అండ్ గ్యాస్ 1.11 శాతం, హెల్త్‌కేర్ 1.06 శాతం, బ్యాంకెక్స్ 0.49 శాతం, ఎనర్జీ 0.45 శాతం, సేవలు 0.22 శాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో, సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు చాలా వరకు దిగువన ట్రేడవుతున్నాయి. సోమవారం అమెరికా మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 2.12 శాతం క్షీణించి 83.37 డాలర్లకు చేరుకుంది. ఎఫ్ఐఐలు సోమవారం రూ. 549.37 కోట్ల విలువైన ఈక్విటీలను అమ్మారు. సెన్సెక్స్ సోమవారం 594.91 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ 181.15 పాయింట్లు ఎగిసింది.

# తగ్గిన బండ్ల అమ్మకాలు

- గత నెల 7 శాతం డౌన్
- భారీగా తగ్గిన టూవీలర్ల సేల్స్



**న్యూఢిల్లీ:** దేశీయ మార్కెట్లో ఆటోమొబైల్స్ రిటైల్ అమ్మకాలు ఈ ఏడాది అక్టోబర్‌లో 7.73 శాతం క్షీణించి 21,17,596 యూనిట్లకు చేరుకున్నాయి. 2022 అక్టోబర్ లో దేశీయ మార్కెట్లో ఆటోమొబైల్స్ రిటైల్ అమ్మకాలు 22,95,099 యూనిట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా టూవీలర్ల అమ్మకాలు బాగా తగ్గిపోయాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) తెలిపింది. గత నెల మొదటి రెండు వారాల్లో మంచి రోజులు లేకపోవడం కూడా అమ్మకాలు తగ్గడానికి కారణమని తెలిపింది. ఫాడా తాజా డేటా ప్రకారం, గత నెలలో టూవీలర్ రిటైల్ అమ్మకాలు 15,07,756 యూనిట్లుగా ఉన్నాయి. అంతకు ముందు సంవత్సరం అక్టోబరులో 17,25,043 యూనిట్లు అమ్ముడయ్యాయి. అంటే అమ్మకాలు 12.60 శాతం తగ్గాయి. ప్యాసింజర్ వెహికల్ (పివి) రిటైల్ అమ్మకాలు 1.35 శాతం తగ్గి 3,53,990 యూనిట్లకు పడిపోయాయి. త్రీవీలర్ విక్రయాలు 45.63 శాతం పెరిగి 1,04,711 యూనిట్లకు చేరాయి. అంతకు ముందు ఏడాది అక్టోబరు నెలలో 71,903 యూనిట్లు అమ్ముడుపోయాయి. ట్రాక్టర్ల అమ్మకాలు 58,823 యూనిట్ల నుండి 62,440 యూనిట్లకు పెరిగాయి. కమర్షియల్ వెహికల్స్ రిటైల్ విక్రయాలు ఈ ఏడాది అక్టోబర్‌లో 10.26 శాతం పెరిగి 88,699 యూనిట్లకు చేరాయని ఫాడా ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. వార్షికంగా అమ్మకాలు తగ్గినా, నెలవారీగా చూస్తే 13 శాతం పెరిగాయని తెలిపారు. ట్రాక్టర్లు మినహా, అన్ని సెగ్మెంట్లు ఆశించిన వృద్ధిని సాధించాయని. నవరాత్రి సందర్భంగా టూవీలర్ల అమ్మకాలు 22 శాతం, త్రీవీలర్ల అమ్మకాలు 43 శాతం, కమర్షియల్ వెహికల్స్ 9 శాతం, పీవీల అమ్మకాలు 7 శాతం పెరిగాయని ఆయన వివరించారు. అయితే పీవీ సెగ్మెంట్లో ఇన్వెంటరీ స్థాయి 63-66 రోజుల వరకు ఉందని ఫాడా ఆందోళన ప్రకటించింది. దీనిని తగ్గించడానికి కంపెనీలు డిస్పాచ్‌లను కుదించాలని, ఆఫర్లను పెంచాలని సూచించింది.

## దీపావళిపై ఆశలు...

పండుగ సీజన్ వల్ల తమ అమ్మకాలు మరింత పెరుగుతాయని ఆటోమొబైల్ కంపెనీలు భావిస్తున్నాయి. ఇవి వాడే కమోడిటీల ధరలు తగ్గాయి. మార్జిన్లు పెరగడం మొదలయింది. సెమీ కండక్టర్ల కొరత లేదు. నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 28 శాతం పెరిగింది. ఈ నెలే ఇది 1.7 శాతం పెరిగింది. వార్షికంగా అమ్మకాలు తగ్గినప్పటికీ నవరాత్రి సమయంలో బుకింగ్స్ భారీగా వచ్చాయి. కొత్త మోడల్స్.. ముఖ్యంగా ఎస్‌యూవీలు పెద్ద ఎత్తున లాంచ్ అయ్యాయి. జనం వీటిని కొనడానికి ఎగబడుతున్నారు. నవరాత్రి సమయంలో వెహికల్ రిజిస్ట్రేషన్లు 18 శాతం పెరిగాయి. ఇది ఆల్‌టైం హై కావడం విశేషం. అయితే ఎన్నికల కారణంగా కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు మందకొడిగా ఉన్నాయి. పీవీల రిజిస్ట్రేషన్లు మాత్రం నవరాత్రుల సమయంలో 6.5 శాతం పెరిగాయి. ఈ ఏడాది అక్టోబరు రిజిస్ట్రేషన్లు వార్షికంగా 1.36 శాతం తగ్గాయి. అక్టోబరులో మంచి రోజులు లేకపోవడం ఇందుకు కారణమని ఫాడా తెలిపింది. అయినప్పటికీ నెలవారీగా అమ్మకాలు బాగానే పెరిగాయి. అందుకే టాటా మోటార్స్, బజాజ్ ఆటో, టీవీఎస్ మోటార్స్ షేర్లు బాగా పెరుగుతున్నాయి. మిగతా ఆటో కంపెనీల షేర్లు కూడా లాభాల బాటలోనే ఉన్నాయి.

నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ (100కు) | డజన్
హైదరాబాద్ | ₹ 515 | 72
వరంగల్ | ₹ 517 | 72

సెన్సెక్స్ 16 64,942
నిఫ్టీ 5 19,407

బంగారం ధరలు (10గ్రాములు)
హైదరాబాద్
₹ 62,720 (24 క్యారెట్లు)
₹ 61,470 (22 క్యారెట్లు)
చెన్నై
₹ 58,080 (22 క్యారెట్లు)
₹ 48,290 (18 క్యారెట్లు)

వెండి ధర (కేజీ)
హైదరాబాద్
₹ 73,500

# పేమెంట్స్ ఆటోమేషన్ పెరుగుతోంది

- అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సర్వే వెల్లడి

**న్యూఢిల్లీ:** దేశంలో పేమెంట్స్ సిస్టమ్ ఆటోమేషన్ జోరందుకుంటోందని ఒక సర్వే వెల్లడించింది. 84 శాతం బిజినెస్‌లు పార్షియల్ ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా సప్లయర్లకు పేమెంట్స్ జరుపుతున్నట్లు తమ సర్వేలో తేలిందని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సర్వే పేర్కొంది. సెంటర్ ఫర్ ఎకనమిక్స్ అండ్ బిజినెస్ రిసెర్చ్ (సీఈబీఆర్) తో కలిసి 513 బిజినెస్‌లపై ఈ సర్వే నిర్వహించారు. సర్వేలో సోల్ ప్రొప్రయిటర్ బిజినెస్‌లు, మైక్రో బిజినెస్‌లు, స్మాల్ అండ్ మీడియం బిజినెస్‌లతోపాటు, పెద్ద బిజినెస్‌లు కూడా ఉన్నాయని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వివరించింది. బిజినెస్‌లు తమ పేమెంట్స్ విధానాలను పూర్తిగా ఆటోమేట్ చేసుకోని 34 శాతం బిజినెస్‌లను వారి భాగస్వాములు ఆటోమేట్ చేసుకోమని కోరుతున్నట్లు సర్వేలో వెల్లడైందని తెలిపింది. పేమెంట్స్‌సిస్టమ్‌ను పూర్తిగా ఆటోమేట్ చేసుకున్న బిజినెస్‌లలో 58 శాతం బిజినెస్‌లు తమ ఇన్వాయిసింగ్ యాక్యురేట్‌గా ఉంటోందని, వేగం పెరిగిందని చెప్పినట్లు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సర్వేలో తేలింది.

# నెట్‌లింక్స్ లాభం రూ. 1.34 కోట్లు



**హైదరాబాద్, వెలుగు:** నెట్‌లింక్స్ లిమిటెడ్ రెవెన్యూ సెప్టెంబర్ 2023 క్వార్టర్లో 97 శాతం పెరిగి రూ. 4.71 కోట్లకు చేరింది. అంతకు ముందు ఏడాది క్యూ2 లో కంపెనీ రెవెన్యూ రూ. 2.39 కోట్లు మాత్రమేనని కంపెనీ తెలిపింది. సెప్టెంబర్ 2023 క్వార్టర్లో లాభం ఏకంగా 261 శాతం గ్రోత్‌తో రూ. 1.34 కోట్లయింది. అంతకు క్రితం ఏడాది క్యూ2 లో నెట్‌లింక్స్ లిమిటెడ్ లాభం రూ. 37 లక్షలే. క్యూ2 లో మంచి పెర్ఫార్మెన్స్ సాధించగలిగామని, కంపెనీ చేజిక్కించుకున్న రూ. 11.20 కోట్ల పెద్ద ఆర్డరు వల్లే ఇది సాధ్యమైందని నెట్‌లింక్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా మనోహర్ లోకారెడ్డి చెప్పారు. రాబోయే క్వార్టర్స్‌లోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వాటాదారులకు లాంగ్‌టర్మ్ వాల్యూ క్రియేట్ చేసే దిశలో బోనస్ షేర్స్ ఇష్యూను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశామని అన్నారు.

# ‘యూఏఈ’కు లీ ఫార్మా స్మూత్‌వాక్ టాబ్లెట్స్




**హైదరాబాద్, వెలుగు:** ఫార్మాస్యూటికల్ కంపెనీ లీ ఫార్మా.. కీళ్ల వ్యాధి చికిత్సలో వాడే బయోకార్టిలేజ్ స్మూత్‌వాక్ టాబ్లెట్లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రాంతంలో మార్కెట్ చేయనుంది. యూఏఈకి చెందిన మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ నుంచి ఈ మేరకు అనుమతి పొందింది. భారత్ లో తయారైన ఇటువంటి ఉత్పాదనకు యూఏఈలో ఆమోదం రావడం ఇదే మొదటిసారి అని ప్రకటించింది. ఈ ఉత్పత్తిని అన్ని మధ్యప్రాచ్య దేశాలలో, తూర్పు ఆసియా దేశాలలో విక్రయించేందుకు కంపెనీ దరఖాస్తు చేసుకుంది. అలాగే మార్కెటింగ్ ఆథరైజేషన్ కోసం యూఎస్ ప్రభుత్వానికి 2024 మూడవ క్వార్టర్‌లో దరఖాస్తు చేస్తామని కంపెనీ డైరెక్టర్ లీలా రాణి ఈ సందర్భంగా తెలిపారు.

# 30 శాతం పెరిగిన ఐఆర్‌సీటీసీ లాభం

- రెండో క్వార్టర్‌లో రూ.295 కోట్లు
- షేరుకు రూ.2.5 చొప్పన డివిడెండ్




**న్యూఢిల్లీ:** భారతీయ రైల్వే పర్యాటక, క్యాటరింగ్ విభాగమైన ఐఆర్‌సీటీసీ ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన క్వార్టర్‌లో రూ. 295 కోట్ల స్టాండలోన్ నికర లాభాన్ని సాధించింది. ఇది గత ఏడాది కాలంలో పోస్ట్ చేసిన రూ. 226 కోట్లతో పోలిస్తే 30శాతం పెరిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం వార్షికంగా 23శాతం పెరిగి రూ.995 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదే క్వార్టర్‌లో రూ.806 కోట్లు వచ్చాయి. కంపెనీ బోర్డు 2024 ఆర్థిక సంవత్సరానికి ప్రతి షేరుకు రూ. 2.5 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ఆమోదించింది. అర్హతగల వాటాదారులను గుర్తించడానికి నవంబర్ 17 ను రికార్డు తేదీగా నిర్ణయించింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన, పన్ను తర్వాత లాభం 27శాతం పెరిగి రూ. 232 కోట్లకు చేరింది. సెగ్మెంట్ వారీగా చూస్తే, తాజా క్వార్టర్‌లో క్యాటరింగ్ సెగ్మెంట్ నుండి వచ్చే ఆదాయం 29శాతం పెరిగి రూ.431 కోట్లకు చేరుకుంది. ఏడాది క్రితం రూ.334 కోట్లుగా ఉంది. రైల్ నీర్ సెగ్మెంట్ ఆదాయం 4శాతం పెరిగి రూ.78 కోట్లకు చేరుకుంది. ఇది గత ఏడాది కాలంలో రూ.75 కోట్లుగా ఉంది. ఇంటర్నెట్ టికెటింగ్ వ్యాపార ఆదాయాలు 9శాతం పెరిగి రూ. 327 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే క్వార్టర్‌లో రూ. 300 కోట్లు వచ్చాయి. పర్యాటక వ్యాపార ఆదాయాలు 39శాతం పెరిగి రూ.96.5 కోట్లకు చేరుకున్నాయి. రాష్ట్ర తీర్థ సెగ్మెంట్ నుండి గత ఏడాది రూ. 29.6 కోట్లుగా ఉన్న ఆదాయం తాజా క్వార్టర్‌లో రెండింతలు పెరిగి 64.8 కోట్లకు చేరుకుంది. ఇబిటా వార్షికంగా 20శాతం పెరిగి రూ. 366 కోట్లకు పెరిగింది. మార్జిన్లు 36.8శాతం ఉన్నాయి. మంగళవారం ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్లు 1.68శాతం లాభంతో రూ.682.75 వద్ద ముగిశాయి.




# హైదరాబాద్‌లో మైసన్ సియా షోరూమ్

**హైదరాబాద్, వెలుగు:** హోం డెకర్‌బ్రాండ్ మైసన్ సియా, హైదరాబాద్‌లో తన సరికొత్త స్టోర్‌ను ప్రారంభించింది. నగరంలోని బంజారాహిల్స్‌లో 3,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేసింది. ఈ స్టోర్ ప్రపంచంలోని అత్యుత్తమ గృహాలంకరణలకు సంబంధించిన అద్భుతమైన వస్తువులను, కళాఖండాలను ప్రదర్శిస్తుందని సంస్థ ప్రకటించింది. ప్రతి ఒక దానిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రముఖ లగ్జరీ అటెలియర్ల నుండి ఎంపిక చేశామని తెలిపింది. వినియోగదారులు ఆధునిక యూరోపియన్ వీధిలో ఉన్న అనుభూతిని పొందేటట్టుగా ఈ స్టోర్‌ను తీర్చిదిద్దామని పేర్కొంది. ప్రత్యేకమైన కళాఖండాలు, ప్రత్యేకమైన సెంటర్ పీసులు, విలక్షణమైన శిల్పాల వంటివి ఇక్కడ లభిస్తాయి. లగ్జరీ టేబుల్‌వేర్, లిమిటెడ్ ఎడిషన్ శిల్పాలను కూడా కొనుక్కోవచ్చని, మైసన్ సియా ఫౌండర్, సీఈఓ ప్రతిక అగర్వాల్ అన్నారు.

# రూపీ డినామినేటెడ్ బాండ్స్ రానున్నాయ్

- ఎన్‌డీబీ ప్లాన్




**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది రూపీ డినామినేటెడ్ బాండ్స్ ఇష్యూ ద్వారా ఫండ్స్ సమీకరించాలని న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్లాన్ చేస్తోంది. ఇండియాలోని ప్రాజెక్టులకు అవసరమైన ఫండ్స్ కోసం ఈ విధంగా రూపీ బాండ్స్ ఇష్యూ చేసే ఆప్షన్ పరిశీలిస్తున్నట్లు ఎన్‌డీబీ సీనియర్ ఆఫీసర్ ఒకరు మంగళవారం వెల్లడించారు. లోకల్ కరెన్సీ రిసోర్సెస్ సేకరించడం అనేది ఎన్‌డీబీ వ్యూహంలో ఒక భాగమని, మొత్తం రిసోర్సెస్‌లో 30 శాతాన్ని ఈ రూపంలో సమీకరిస్తామని ఎన్‌డీబీ చీఫ్ రిస్క్ ఆఫీసర్ అనిల్ కిషోరియా చెప్పారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా (బ్రిక్స్ దేశాలు) లు కలిసి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌ను 2014 లో షాంఘై హెడ్‌క్వార్టర్స్‌గా ఏర్పాటు చేశాయి. ఇటీవలే సౌత్ ఆఫ్రికా కరెన్సీ ర్యాండ్‌లోనూ నిధులు సమీకరించినట్లు కిషోరియా వెల్లడించారు. వచ్చే ఏడాది రూపీ డినామినేటెడ్ బాండ్స్ ఇష్యూకు అవసరమైన అనుమతులు వస్తాయని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఎంత మొత్తం సేకరించేదీ ఇప్పుడే చెప్పలేమని అన్నారు. లోకల్ కరెన్సీలో నిధులు సమీకరించడం వల్ల ఫారెక్స్ రిస్క్ తగ్గడంతోపాటు, ఫైనాన్సింగ్ సులభమవుతుందని ఆయన వివరించారు. ఢిల్లీ-మీరట్ రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్, ముంబై, ఇండోర్ మెట్రో వంటి ఇంపార్టెంట్ ప్రాజెక్టులకు ఎన్‌డీబీ డబ్బు ఇచ్చినట్లు చెప్పారు. రాజస్థాన్, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్‌లలో వాటర్ ప్రాజెక్టులకు, మేఘాలయాలో ఎకో టూరిజమ్ ప్రాజెక్టులకు కూడా తాము నిధులు సమకూర్చినట్లు కిషోరియా వెల్లడించారు.

# దివాలా పిటిషన్ వేసిన వీవర్క్

**న్యూయార్క్:** అప్పులు పెరిగిపోవడంతో ఆఫీస్ షేరింగ్ కంపెనీ వీవర్క్ చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలు చేసింది. స్టేక్‌హోల్డర్లతో తాము రీస్ట్రక్చరింగ్ సపోర్ట్ ఒప్పందం కుదుర్చుకున్నామని, దీనివల్ల కంపెనీ అప్పు భారీగా తగ్గుతుందని తెలిపింది. ఒకప్పుడు ఈ కంపెనీ వాల్యుయేషన్ 44 బిలియన్ డాలర్ల వరకు వెళ్లింది. ఇప్పుడు సంస్థ అప్పుల విలువ 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. అప్పులను ఈక్విటీలుగా మార్చుకోవడానికి 90 శాతం మంది లెండర్లు ఒప్పుకున్నారని కంపెనీ సీఈఓ డేవిడ్ టాలీ చెప్పారు. అయితే తమ ఇండియా కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయమూ ఉండబోదని వీవర్క్ తెలిపింది. ఇది ప్రత్యేక సంస్థ అని పేర్కొంది.

## టీవీఎస్ నుంచి కింగ్ డ్యూరామాక్స్ ప్లస్




టీవీఎస్ మోటార్ కంపెనీ తన కొత్త త్రీవీలర్.. కింగ్ డ్యూరామాక్స్ ప్లస్‌ను లాంచ్ చేసింది. ఇది పెట్రోల్, సీఎన్‌జీ వెర్షన్లలో అందుబాటులో ఉంటుంది. సీఎన్జీ వేరియంట్ ధర రూ.2,57,190 కాగా, పెట్రోల్ వేరియంట్ ధర రూ.2,35,552 (ఎక్స్‌షోరూమ్, బెంగళూరు) అని కంపెనీ తెలిపింది. టీవీఎస్ కింగ్ డ్యూరామాక్స్ ప్లస్‌లో 225 సీసీ 4 స్ట్రోక్ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్ ఉంటుంది. డ్యూయల్ రేటెడ్ ఫ్రంట్ సస్పెన్షన్, విశాలమైన కేబిన్, ఆల్‌గేర్ స్టార్ట్ సిస్టమ్, ట్యూబ్‌లెస్ టైర్లు వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.


## విశాక ఇండస్ట్రీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: సర్వే నం.315, ఎలుమల గ్రామం, ఆర్.సి.పురం మండలం, సంగారెడ్డి జిల్లా-502300, తెలంగాణ రాష్ట్రం.
కార్పొరేట్ కార్యాలయం: "విశాక టవర్స్", 1-8-303/69/3, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003.
ఫోన్: 040-27813833; 27813835, www.visaka.co, ఇ-మెయిల్: vil@visaka.in
CIN: L52520TG1981PLC003072

### సెప్టెంబర్ 30, 2023 తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సరం కొరకు ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షలలో)

| క్ర.సం. | వివరాలు | స్వతంత్ర: ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్ చేసినవి | 30-06-2023 ఆడిట్ చేసినవి | 30-09-2022 ఆడిట్ చేసినవి | ముగిసిన అర్థ సంవత్సరం 30-09-2023 ఆడిట్ చేసినవి | 30-09-2022 ఆడిట్ చేసినవి | ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్ చేసినవి | ఏకీకృత: ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్ చేసినవి | 30-06-2023 ఆడిట్ చేసినవి | 30-09-2022 ఆడిట్ చేసినవి | ముగిసిన అర్థ సంవత్సరం 30-09-2023 ఆడిట్ చేసినవి | 30-09-2022 ఆడిట్ చేసినవి | ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి వచ్చిన మొత్తం ఆదాయం | 34,209.15 | 44,908.62 | 36,476.99 | 79,117.77 | 84,671.71 | 1,65,758.82 | 34,123.08 | 45,034.43 | 36,695.20 | 79,157.51 | 84,934.06 | 1,66,395.88 |
| 2 | కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయించిన అంశాలకు ముందు) | (630.21) | 1,667.85 | 1,019.24 | 1,037.64 | 6,217.58 | 7,766.18 | (632.66) | 1,636.47 | 1,014.33 | 1,003.81 | 6,202.57 | 7,678.00 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన అంశాల తరువాత) | (630.21) | 1,667.85 | 1,019.24 | 1,037.64 | 6,217.58 | 7,445.57 | (632.66) | 1,636.47 | 1,014.33 | 1,003.81 | 6,202.57 | 7,357.39 |
| 4 | పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన అంశాల తరువాత) | (492.26) | 1,226.20 | 744.48 | 733.94 | 4,607.04 | 5,479.04 | (507.05) | 1,194.82 | 737.56 | 687.77 | 4,590.02 | 5,358.71 |
| 5 | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత) కలిగి ఉన్నది) | (563.46) | 1,226.20 | 724.33 | 662.74 | 4,586.89 | 5,441.27 | (578.25) | 1,194.82 | 717.41 | 616.57 | 4,569.87 | 5,320.94 |
| 6 | ఈక్విటీ షేరు మూలధనం | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 | 1,728.10 |
| 7 | ఒక్కో షేరుకి సంపాదన (ప్రతిదానికి రూ. 2/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) (గమనిక నం.2ను చూడండి) | | | | | | | | | | | | |
| | 1. ప్రాథమిక (రూ.) | (0.57) | 1.42 | 0.86 | 0.85 | 5.33 | 6.34 | (0.59) | 1.38 | 0.85 | 0.80 | 5.31 | 6.20 |
| | 2. తగ్గించిన (రూ.) | (0.57) | 1.42 | 0.86 | 0.85 | 5.33 | 6.34 | (0.59) | 1.38 | 0.85 | 0.80 | 5.31 | 6.20 |

గమనిక:
1. పైన తెలిపిన ఫలితాలు 07 నవంబర్, 2023 న నిర్వహించిన దాని సమావేశంలో ఆడిట్ కమిటీ ద్వారా విచారించబడి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల చే ఆమోదించబడినవి.
2. బోర్డ్ & షేర్ హోల్డర్ల ఆమోదం ప్రకారం, ఒక్కోటి రూ. 10/- ప్రకటిత విలువ కలిగిన కంపెనీ ఈక్విటీ షేర్లు అనగా 17,280,952 షేర్లు మే 15,2023(రికార్డు తేది) నుండి వర్తింపుతో పూర్తిగా చెల్లించబడిన, ఒక్కోటి రూ. 2/- ప్రకటిత విలువ కలిగిన 86,404,760 షేర్లలోకి విభజించబడినవి / ఉప-విభాగాలుగా చేయబడినవి. పైన తెలిపిన కాలాలకు సమర్పించబడిన ఒక్కో షేరు సంపాదన (EPS) Ind AS 33కు అనుగుణంగా కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లలోకి విభజించబడుట / ఉప విభాగాలుగా చేయుట కొరకు తర్వాత సర్దుబాటు చేయబడతాయి.
3. పైన తెలిపినవి SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ లకు దాఖలు చేసిన ముగిసిన త్రైమాసిక/అర్థ సంవత్సర ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ ల వెబ్‌సైట్లు అనగా www.nseindia.com & www.bseindia.com లో మరియు కంపెనీ వెబ్‌సైట్ www.visaka.co లో లభిస్తుంది.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల తరఫున
విశాక ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
శ్రీమతి జి.సరోజ వివేకానంద్
మేనేజింగ్ డైరెక్టర్
DIN-00012994

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 07-11-2023